بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ      وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 16.10.2015 (Telugu)

**మీ జమాఅత్ ప్రపంచములో అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న సంస్థా అని ఒక పాత్రికేయుడు నాతో అనెను. ఒక అంతర్జాతీయ సంస్థగా చూచినచో నిశ్చయముగా అహ్మదియ్య జమాఅత్ అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న జమాఅత్ అని నేనంటిని. ఇప్పడీ విషయమును ఇతరులు కూడ నమ్ముచున్నారు. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రొత్తగా బైఅత్ చేసిన వ్యక్తుల మధ్య కూర్చొని యుండగా ప్రేమపూర్వకంగా వారితో ఇట్లనిరి. మీరు చాలా అదృష్టవంతులు. పెద్ద పెద్ద మౌల్వీల కొరకు అల్లాహ్ తాలా తలుపులను మూసివేసి, మీ కొరకు తెరిసెను.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 16.10.2015 తేదీన జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

గత కొద్ది రోజుల క్రితం నేను హాలేండ్‌లో యుంటిని. మీ జమాఅత్ ప్రపంచములో అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న సంస్థా అని ఒక పాత్రికేయుడు నాతో అనెను. ఒక అంతర్జాతీయ సంస్థగా చూచినచో నిశ్చయముగా అహ్మదియ్య జమాఅత్ అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న జమాఅత్ అని నేనంటిని. ఇప్పుడీ విషయమును ఇతరులు కూడ నమ్ముచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఇదొక నిదర్శనము. ఒక కుగ్రామము నుండి వెలువడిన పిలుపు నేడు ప్రపంచములోని ప్రతి గ్రామము, పట్టణములో మారుమ్రోగుచున్నది. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తించబడునని ఒక సాధారణ వ్యక్తి ఆలోచించలేడనే విషయమును మనము తలచుకున్నప్పుడు దీని స్థాయి మరింత అధికమగును. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తింపు పొందు ఒక సమయము వచ్చునని, ఇది అల్లాహ్ తాలా సహాయముతో విస్తరించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనములలో, తమ ఉపదేశములలో అల్లాహ్ తాలాతో వార్తనందుకొని ఎంతో నమ్మకముగా తెలిపిరి. వారొకసారి ఇట్లనిరి. అల్లాహ్ తాలా ఈ సంస్థను వ్యాపింపజేయుచున్నాడు, ఈ సంస్థను ప్రపంచములో వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా తలచెను. మరొక కథనము ప్రకారము వారిట్లనిరి. క్రమ క్రమంగా అల్లాహ్ తాలా ఈ సంస్థను పెంచును. తుదకు ఇది అన్నిటిపై విజయము సాధించును. క్రమంగా చేయుట అల్లాహ్ తాలా సాంప్రదాయము. మన జమాఅత్ ప్రగతి చెందుచున్న విధముగా ఏ వృక్షము ఫలమునందించదు. ఇది అల్లాహ్ తాలా సంకేతము, మహిమ.

మేము ఈ విశ్వాసముపైనే యున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు ప్రతి అహ్మదీ నిశ్చయముగా ఈ విశ్వాసముపైనే యుండును. ఒక చిన్న, మారుమూల గ్రామము నుండి వెలువడిన ఒక పిలుపును అల్లాహ్ తాలా కేవలము 125 సం॥లలోనే ప్రపంచములోని నలుమూలలకు వ్యాపింపజేయడమే కాక విధేయుల సంస్థలను స్థాపించుచున్నాడు. అవి వారి పట్ల విధేయత, విశ్వసనీయతలో పెరుగుచున్నవి. ఆ అల్లాహ్ తాలాయే తన అనుగ్రహముతో ఆపదలు దూరము చేయడంతో ఈ సంస్థ అన్నిటిపై విజయము సాధించునను విషయము కూడ పూర్తి అగును. ఇన్షాఅల్లాహ్. ఇప్పుడు ఈ సంస్థ వ్యాపించుచున్న కాలము నుండి మనము

వెళ్లుచున్నాము. ఇప్పుడే క్రమేణ ప్రగతి ప్రపంచానికి కూడ కనిపించుచున్నది. అందుకే ప్రపంచములో అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న సంస్థా అని ఈ పాత్రికేయుడు నన్ను ప్రశ్నించెను. వేరే ప్రాంతములలో ఈ ప్రశ్న అడుగుతారు. అహ్మదియ్య జమాఅత్ అతి వేగముగా ప్రగతి చెందుచున్నదని అంగీకరింతురు. నిస్సందేహముగా ఆపదలు కూడ ఎదురగుచున్నవి. కాని బైఅత్‌ల గురించి, బైఅత్ చేయు వ్యక్తుల సంఘటనలను తెలుపు ప్రపంచ నలుమూలల నుండి వచ్చుచున్న నివేదికలను చూసి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యతిరేకత ఎంత వరకు చేరినదని, అల్లాహ్ తాలా వారి సహాయములో ఎటువంటి దృశ్యములను చూపుచున్నాడని ఆశ్చర్యము కలుగును. ఇదొక మానవ సృష్టి అయినచో ఎప్పుడో అంతము కావలసియుండెను, దీని అసత్య రహస్యము బహిర్గతము కావలసియుండెను, కాని ఇది అంతమయ్యే బదులు అల్లాహ్ తాలా ప్రగతిని చూపుచున్నాడు.

అల్లాహ్ తాలా ఏ విధముగా సంకేతము చూపుచున్నాడు, ప్రజలను ఎలా పట్టుకొని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లోకి తీసుకొచ్చుచున్నాడో చూచి ఆశ్యర్యము కలుగును. హ్రజత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ కాలములో సత్య స్వప్నములు అధికమగుచున్నవి. స్వప్నము ద్వారా ప్రజలకు తెలుపాలని అల్లాహ్ తాలా ఆశించుచున్నట్లు తెలియుచున్నది. ఆకాశములో మిడుతల వలె దేవదూతలు సంహరించుచున్నారు. నమ్ముము, నమ్ముమని వారు హృదయములలో ఆలోచన కలిగించుచున్నారు. గత సం॥ సంభవించిన ఇటువంటి కొన్ని సంఘటనలను నేనిప్పుడు ప్రస్తావింతును. అనేక సంఘటనల నుండి స్వప్నముల ద్వారా అల్లాహ్ తాలా మార్గదర్శనము చేసిన కొన్ని సంఘటనలను నేను ఎన్నుకొన్నాను. ఖాదియాన్ నుండి వేల మైళ్ల దూరములో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తర సాకర్యములు లేని ప్రాంతములో కూడ అల్లాహ్ తాలా ఎలా మార్గదర్శనము చేయుచున్నాడో చూచి ఆశ్చర్యము కలుగును. మారిషస్ దగ్గర ఒక చిన్న ద్వీపము మాయూటే యున్నది. మబల్లిఘ్ అక్కడికి వెళ్లిరి. ఒక అహ్మదియేతర మిత్రులు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వప్నములో చూచిరి. కొంత కాలము తరువాత ఎమ్.టి.ఏ.తిలకించే అవకాశము వారికి లభించెను. ఎమ్.టి.ఏ.పై హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రమును చూచి నేను స్వప్నములో చూచిన మహా సజ్జనులు వీరేనని వారనిరి. అహ్మదియ్య సంస్థయే నిజమైన ఇస్లాం అని వారికి నమ్మకము కలిగెను. తద్వారా వారు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి.

ఆఫ్రికాలో గనీకనాకరి అను ఒక సుదూర ప్రాంత దేశము యున్నది. ఇక్కడి నగరములోని విశ్వవిద్యాలయములో సులేమాన్ గారను ఒక విద్యార్థి యున్నారు. చాలా కాలము నుండి ప్రచారము పొందుచున్నా బైఅత్ చేయడం లేదు. ఒక రోజు వచ్చి నాకు సంతృప్తి కలిగినది, బైఅత్ చేయదలచితినని అనిరి. మీరెలా సంతృప్తి చెందినారని వారిని అడగగా వారు తమ స్వప్నము వినిపించిరి. నేనొక పడవలో కూర్చున్నాను, మా పడవ దగ్గర మరో పడవ మునుగుచున్నది. అందులోని ప్రయాణికులు సహాయము కొరకు మమ్ములను పిలుచుచున్నారు. మేము వారికి సహాయము చేయగా వారు మా పడవలో కూర్చొనిరి. మేము ఏ మేజా చుట్టు కూర్చున్నామో అక్కడ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం కూడ యున్నారు. సేవించుటకు మాకు పాల పాత్ర కూడ ఇచ్చుచున్నారు. నేను ఆ పాత్రను త్రాగినాను, పుష్టిగా పాలు త్రాగినాను, దాని రుచి ఎంతో రుచికరముగా యుండెను. నిద్ర లేచిన తరువాత ప్రాణదాత అయిన ఈ పానీయము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పడవలో ప్రవేశించి, బైఅత్ చేసినచో మాత్రమే లభించునని నేను భావింతిచిని. తద్వారా వారు బైఅత్ చేసిరి.

భారత దేశములోని దక్షిణ ప్రాంతములో గల ఒక రాష్ట్రము కేరళలో గల ఒక క్రొత్త అహ్మదీ అబ్దుల్ మజీద్ గారు కేబుల్ ద్వారా టి.వి. తిలకించేవారు. అనుకోకుండా ఎమ్.టి.ఏ. చూసే అవకాశము వారికి లభించెను. వారికి

ఆసక్తి పెరుగుచూ పోయెను. వారు గతములో 'తరీకత్' పద్ధతిని ఆచరించేవారు. ఒక పీర్ గారి బైఅత్ చేసియుండిరి. వారి కథనము ప్రకారము ఎమ్.టి.ఏ. చూచుచుండగా ఒకట్రెండు నెలలు గడవకముందే వారిట్లు స్వప్నములో చూచిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను దర్శించుచున్నారు. మరణించిన పీర్ గారు కూడ దర్శనానికి వచ్చినట్లు వారు చూచిరి. ఈ స్వప్నము తరువాత జమాఅత్ గురించి వాకబు చేయుచు ఖాదియాన్ చేరుకొని, అక్కడే బైఅత్ చేసిరి.

ఉత్తర ఆఫ్రికాలో తియూన్స్ అను దేశము గలదు. ఇక్కడ ఖాదిర్ గారని ఒక మిత్రులున్నారు. జమాఅత్ పట్ల ఆకర్షితులైనా బైఅత్ చేయుటకు మనసు ఒప్పుకోలేకుండెను. ఇమామ్ మహ్దీని ప్రవక్తగా నమ్ముటకు సిద్ధముగా లేనందున సంతృప్తి చెందకుండెను. హుజూర్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన ఒక శాసనరహిత ప్రవక్త అని, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే వారు సర్వము పొందిరని, ఆవతరించు మసీహ్ ప్రవక్త స్థాయిలో రావలసియుండెనని ముస్లిములకు తెలిసినచో విశ్వసింతురు. సంక్షిప్తమేమనగా వారు నమ్ముటకు సిద్ధముగా లేకుండిరి. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాం గారే ఇమామ్ మహ్ది అని అల్లాహ్ తాలా నాకు తెలిపినచో నేను నమ్ముదునని వారు నిశ్చయించుకొనిరి. ఇంతలోనే ఒక అహ్మదీయునితో నేను మాట్లాడితిని. ఇమామ్ మహ్దీని గుర్తించి కూడ బైఅత్ చేయనిచో అతడు మూర్ఖత్వ మరణము పొందునని అతడు నాకొక సూచన తెలిపెను. ఈ విషయము నన్ను లోతుగా ప్రభావము చేసెను. కనుక రాత్రి నేను ఇస్తిఖార చేసితిని. స్వప్నములో ఇట్లు చూచితిని. నేను పవిత్ర ఖుర్ఆన్ చదువుచున్నాను. ఒక చోట ఆగగా అక్కడ اِنِّیۡ اَنۡصُرُکَ یَا اَحۡمَدُ వ్రాసియుండెను. ఈ స్వప్నము చూచి నేను వెంటనే బైఅత్ చేసితిని.

మాలీ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఒక చిన్న పట్టణములో పెద్ద వయస్కులైన వ్యక్తి కోలీ బాలీ గారున్నారు. డిశంబర్ 2014లో బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. 1964లో వారు ఆయురికోస్ట్‌లో యున్నప్పుడు ఒక రోజు స్వప్నములో ఇట్లు చూచితిరి. తెల్ల రంగు గల ఇద్దరు వ్యక్తులు వారి వద్దకు వచ్చి, ఇమామ్ మహ్ది అవతరించిరి, వారి బైఅత్ చేయమని అనిరి. అనంతరం వారు ఆర్మి (ఉద్యోగము) లో చేరినందున ఈ స్వప్నమును మరచిపోయిరి. కాని 2014 సంII తరువాత రేడియో ట్యూన్ మార్చుచుండగా అహ్మదియ్య రేడియో దానిని వినడం మొదలు పెట్టగా ఇమామ్ మహ్ది ఆగమనము గురించి వినగానే హృదయ స్థితి మారిపోయినది. స్వప్నము కూడ గుర్తుచ్చొనది. మరణించే ముందు ఇమామ్ మహ్ది బైఅత్ చేసే అనుగ్రహము లభించినదని వారు అల్లాహ్ తాలాకు లక్షలాది కృతజ్ఞతలు తెలిపిరి. 50 సంIIల క్రితం ఈ విషయము వారికి తెలుపబడెను. సత్యస్వభావికులను అల్లాహ్ తాలా ఎన్నడు వృథా చేయడు. ఒక సుదీర్ఘ కాలము గడిచిన తరువాత కూడ అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనము చేసెను.

సవాజిల్యాండ్ అని మరో దేశమున్నది. ఒక అహ్మదీ యువకుడు తాహిర్ గారు గత కొంత కాలము క్రితం బైఅత్ చేసిరి. ఈ సంII రమజాన్‌లో 27వ రాత్రి ఇట్లు స్వప్నము చూచిరి. చంద్రుడు తన కాంతితో ప్రకాశించుచుండెను. ఒక రకంగా పగలు వలె యుండెను. మీరు పొందిన కాంతి ఇదేనని వినబడెను. దీనిని గట్టిగా పట్టుకొనుము. క్రమేణ మొత్తం సవాజిల్యాండ్‌లో వ్యాపించును. ఈ కాంతి అనగా అహ్మదియ్యత్ అని, ఇన్షాఅల్లాహ్ ఇది క్రమేణ దేశమంతటా వ్యాపించునని స్వప్నములో నాకు తెలుపబడెను. ఈ స్వప్నము తరువాత ఈ క్రొత్త అహ్మదీకి స్థిరత్వము లభించెను. మాలీకే చెందిన మరో సంఘటన ఇట్లు గలదు. ఒక జమాఅత్ నాంద్రే బోఘోలో ఒక పెద్ద వ్యక్తి సయీద్ అహ్మద్ గారు అహ్మదియ్యత్ గురించి వినిరి. కాని అహ్మదియ్యత్ గురించి సంతృప్తి పొందాలని వారు భావించిరి. వారు 40 రాత్రులు వరుసగా ప్రార్థన చేసిరి. 21వ రాత్రి వారు స్వప్నములో హజ్రత్ మసీహ్ మౌవూద్

అలైహిస్సలాంను, వారితో పాటు నన్ను కూడ చూచిరి. ఇద్దరు వారి గృహములోకి వచ్చి తమ వెంట వారిని ఆకాశమునకు తీసుకొని పోయిరి. ఈ స్వప్నము చూచి వారికి సంతృప్తి కలిగెను. అనంతరం వారు బైఅత్ చేసిరి.

ఆఫ్రికా వారు అమాయకంగా స్వీకరింతురని ప్రజలు భావింతురు. కాని సత్యమును స్వీకరించు ఆసక్తి యున్నందున విందురు, పరీక్షింతురు. సత్యస్వభావికులైనందున మొండిగా వ్యవహరించరు, అల్లాహ్ తాలా కూడ వారికి మార్గదర్శనము చేయును. మతము కొరకు వారి హృదయములో కూడ వ్యాకులత యుండెను. అందుకే 40 రోజులు వరుసగా ప్రార్థన చేసిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సత్యమైన అవతారులని, ప్రవక్త అని తెలుపుటకు అల్లాహ్ తాలా మసీహ్, మహ్దీ తరువాత ఖిలాఫత్ వ్యవస్థను జారీ చేసెను. అది కూడ అల్లాహ్ తాలా సహాయము పొందుచున్నది. అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యమును కొనసాగించును. ఖలీఫాలను కూడ స్వప్నములో చూపించి మార్గదర్శనము చేయును.

నైజేరియా నుండి ఒక ముసలిమ్ ఇట్లు వ్రాసిరి. ముహమ్మద్ నామము గల ఒక వ్యక్తి తన స్వప్నమును ఇట్లు తెలిపిరి. వారు పడవలో వెలుచుండగా పడవ సముద్ర మధ్య ప్రాంతమునకు చేరెను. అకస్మాత్తుగా తూఫాన్ వచ్చెను. కనుక పడవ మునగడం మొదలై జీవించే అవకాశము లేదని తెలిసెను. అప్పుడు వెంటనే ఒక వ్యక్తి తన చేతులు చాపి నన్ను తీరమునకు చేర్చెను. ఈ దైవదాసుడు ఎవరో నాకు తెలియదు. అనంతరం ముహమ్మద్ నామము గల ఆ వ్యక్తికి దాయి ఇలల్లాహ్, ముఅల్లిమ్‌తో పరిచయమయ్యెను. దాయి ఇలల్లాహ్ ఆ వ్యక్తికి ఎమ్.టి.ఏ. చూపించగా నా చిత్రమును చూచి వెంటనే నన్ను రక్షించిన ఆ దైవదాసుడు వీరేనని తెలిపి, మొత్తం కుటుంబముతో సహా అహ్మదియ్య జమాఅత్‌లో చేరిరి.

ఈజిప్టు నుండి మరో మిత్రులు ఇట్లు వ్రాసిరి. నేను 2004 సం॥లో ఒక స్వప్నము చూచితిని. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిరాబె (రహ్మ) ఒక చోట విశ్రాంతి తీసుకుంటున్నారు. వారితో నేను కూర్చున్నాను. మీరీ విషయమును పరిశీలించవలెనని వారు నాతో అనిరి. నాకప్పుడు అర్థము కాలేదు. అంతకు ముందు నేనెన్నడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిరాబె (రహ్మ)ను చూడలేదు. స్వప్నము చూసిన నాలుగు సం॥ల తరువాత ఎమ్.టి.ఏ.చూచితిని. పరిశీలించితిని. ఈ విధముగా అల్లాహ్ తాలా నాకు విశ్వాసము ప్రసాదించెను. నవంబర్ 2014 సం॥లో బైఅత్ చేయకముందు నేనొక స్వప్నములో ఇట్లు చూచితిని. ఆరాధకులతో నిండి యున్న ఒక మస్జిద్‌లో నేను ప్రవేశించితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అక్కడ ఉపస్థితులైయున్నారు, నన్ను చూచుచున్నారు. నేను హుజూర్ సమీపమునకు చేరగా వారి బదులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ యున్నారు. వీరు అబూబకర్ సద్దీఖ్ అని ఒక పిలుపు వచ్చెను. నేను దగ్గరకు పోగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి ఖలీఫాల విధేయతతోనే దుఆ ఆమోదించబడునని ఈ స్వప్నము ద్వారా నేను అర్థము చేసుకున్నాను.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇట్లనిరి. సత్యమును అర్థము చేసుకొంటున్న వీరు అదృష్టవంతులు. వారి హృదయ స్థితిని చూచి అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనము చేయును. ఇప్పుడు తెలిపిన కొందరి వ్యక్తుల సంఘటనలతో ఇది స్పష్టమైనది. కాని తమను ధార్మిక విద్యావంతులని భావించు వారు దీని నుండి దూరముంటున్నారు. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రొత్తగా బైఅత్ చేసిన వ్యక్తుల మధ్య కూర్చొని యుండగా ప్రేమపూర్వకంగా వారితో ఇట్లనిరి. మీరు చాలా అదృష్టవంతులు. పెద్ద పెద్ద మౌల్వీలకు అల్లాహ్ తాలా తలుపులను మూసివేసి, మీ కొరకు తెరిసెను. ఇక్కడ కూర్చున మీపై, ప్రపంచములో వ్యాపించియున్న వారిపై కూడ అల్లాహ్ తాలా ఉపకారము గలదు. అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహము అల్లాహ్ తాలా మీకందించెను. నేనింతకు

ముందు అనేక సార్లు చెప్పినట్లు మనము అల్లాహ్ తాలా ఈ ఉపకారమును గుర్తుంచుకోవలెను, అందుకు కృతజ్ఞతలు తెలుపవలెను.

జమాఅత్‌లో చేరిన వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. మన జమాఅత్‌నే చూడుము. వీరంతా మన వ్యతిరేకుల నుండే వచ్చిరి. ప్రతి రోజు బైఅత్ చేయుచున్నవారు వారిలో నుండే వచ్చుచున్నారు. వీరిలో ప్రతిభ, అనుగ్రహము లేనిచో ఎలా వచ్చుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. బైఅత్ చేయువారి ఇటువంటి అనేక ఉత్తరములు వచ్చుచుండును. గతములో నేను దూషించేవాడిని, కాని నేనిప్పుడు పశ్చత్తాపము చెందెదను, నన్ను క్షమించగలరు.

హుజూర్ అయ్యదహుల్లాహు తాలా ఇట్లనిరి. నేడు కూడ అనేకుల వైఖరి వ్యతిరేకంగా యుండెను. కానిప్పుడు విధేయతలో ప్రగతి చెందుచున్నారు. మాలీ ముబల్లిఘ్ మాకిట్లు వ్రాసిరి. మా జమాఅత్‌లోని ఒక సభ్యులు సులెమాన్ గారున్నారు. బైఅత్ తరువాత వారి భార్య వీరి సోదరుని వద్దకు వెళ్లి, మీ సోదరుడిప్పుడు ముస్లిం కాదని అనిరి. మీ సోదరుడు అహ్మదీ అయినందున ఇప్పుడు ముస్లిం కాదు. మీరెళ్లి వారికి నచ్చచెప్పగలరని అనిరి. కనుక వారి సోదరునికి చాలా కోపము వచ్చెను. వారు సులెమాన్ గారి వద్దకు వచ్చి అహ్మదియ్యత్‌ను వీడమని అనిరి. వారు అహ్మదియ్యత్‌ను వీడనిచో నాకు నీకు ఎలాంటి సంబంధము యుండదని అనిరి. తుదకు నీ అంత్యక్రియ ప్రార్థన కూడ నేను చదవనని అనిరి. కాని సులెమాన్ గారు సోదరునితో భయపడక స్థిరముగా యుండిరి. వారి సోదరుడు అహ్మదియ్యత్ నుండి తన సోదరున్ని రక్షించుటకు, విని, విమర్శ చేయు ఉద్దేశముతో అహ్మదియ్య రేడియో వినడం మొదలు పెట్టిరి. కాని కొంత కాలము తరువాత వ్యతిరేకి అయిన వారి సోదరుని స్థితి కూడ మారిపోయెను. బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరిరి.

ఇదే విధముగా భాయత దేశము నుండి మురబ్బి అజ్మల్ గారిట్లు వ్రాసిరి. పశ్చిమ బంగాల్‌లోని జిల్లా ముర్షిదాబాద్‌లోని ఒక గ్రామములో ప్రచార సమావేశము ఏర్పాటు చేసిరి. ఈ సమావేశములో అహ్మదియేతర మస్జిద్ కమిటి పర్యవేక్షకులు, మస్జిద్ ముఅజ్జిన్ గారితో పాటు ఇతర విద్యావంతులైన అహ్మదియేతరులు కూడ పాల్గొనిరి. సమావేశము తరువాత మస్జిద్ పర్యవేక్షకులు ఇట్లనిరి. నా అన్న కొడుకు అహ్మదీ. సదా అహ్మదీయులను నేను ద్వేషించేవాడిని. అహ్మదీయులు అధర్ములని నేను భావించేవాడిని. కాని నిశ్చయముగా అహ్మదీయులే నిజమైన ముస్లిములని, ఇతరులందరు ఇస్లాం నుండి ఎంతో దూరమున్నారని అల్లాహ్ తాలా ప్రమాణముతో నేడ నేను చెప్పుచున్నాను. అనతంరం ఈ గ్రామములో 12 మంది బైఅత్ చేసిరి.

అల్లాహ్ తాలా చేయుచున్న పనులివి. జమాఅత్ ఈ సంకేతములను చూస్తున్నది. నిస్సందేహముగా ఈ సంఘటనలు మన విశ్వాసమును మరింత దృఢపరచును. హృదయములను కాంతివంతము చేయుటకు నమ్మక శక్తిని పెంచుట, తమ విశ్వాసములను దృఢపరచవలసిన అవసరమున్నదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఉపదేశించిరి. మన నమ్మక శక్తి పెరుగుచున్నదా? మన హృదయములు కాంతివంతమగుచున్నాయా ? ధర్మము వైపు మనకు ఆకర్షణ గలదా ? మనము ఇస్లామీయ ఆజ్ఞలను పాటించుచున్నామా ? అని మనలోని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

మన ధార్మిక స్థితులవైపు దృష్టి మళ్లించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుము. అల్లాహ్‌తో ఎన్నడు నిరాశ చెందకుము. విశ్వాసుడెన్నడు దేవునితో నిరాశపడడు. దేవునితో నిరాశ చెందుట అవిశ్వాసుల అలవాటు. మన దేవుడు علیٰ کل شیء قدیر అనగా సర్వశక్తిమంతుడు. పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదమును చదువుము. నమాజులను అతి శ్రద్ధతో చదువుము. దాని భావమును కూడ అర్థము

చేసుకొనుము. తమ భాషలో కూడ దుఆలు చేసుకొనుము. పవిత్ర ఖుర్ఆన్‌ను సాధారణ పుస్తకముగా భావించి చదవకుము. దానిని అల్లాహ్ తాలా ప్రవచనమని చదువుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివినట్లే నమాజ్‌ను చదువుము. మీరు చేయవలసిన దుఆలను నమాజ్‌లో చేసుకొనుము. దుఆ నిమములను దృష్టియందుంచుకొనుము. అర్థము చేసుకొంటూ మొత్తం నమాజ్ అనువాదమును చదువుము. నమాజ్‌ను చిలుక వలె చదివినంత వరకు ఒక వ్యక్తి నిజమైన ఏకదైవారాధకుడిగా కాలేడు. ఉన్నత స్థాయికి చేర్చు ప్రభావము అతనిపై పడదు, తట్టు తగలదు. దేవునికి ఎవరు సమానులు లేరని, సాటి లేరని విశ్వసించుము. తమ ఆచరణతో కూడ దీనిని నిరూపించి చూపుము.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనము దేవునితో తమ సంబంధమును దృఢపరచు అనుగ్రహము మనందరికి అల్లాహ్ తాలా కలిగించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమన ఉద్దేశమును అర్థము చేసుకొనువారమగు గాక! జమాఅత్‌లో క్రియాశీల, గట్టి భాగమగుదుము గాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ప్రపంచములో వ్యాపింపజేయువారమగుదుము గాక! అల్లాహ్ తాలా వరములకు సదా వారసులగుచు పోవుదుము గాక! (ఆమీన్)

❀❀❀

BOOK POST (PRINTED MATTER)

To,
.....................................................................
.....................................................................
.....................................................................